# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 67 | వరంగల్ | శనివారం, 22 నవంబర్ 2025 | పేజీలు : 03




# నేనే రాజు.. నేనే మంత్రి..

## అక్రమ ఇసుక వ్యాపారంలో నాకు తిరుగులేదు

- నా వెంటే అందరూ.. నన్ను ఎవరు ఏమి చేయలేరు
- ప్రకంపనలు సృష్టిస్తున్న 'పాలకుర్తి వాణి' కథనాలు

ఇసుక అక్రమ దందాలో నాకు ఎదురు లేదు. నేనే రాజు.. నేనే మంత్రి.. తనను ఎవరు ఏమి చేయలేరు. అందరి అండదండలు నాకు ఉన్నాయి. అనే రీతిలో ఓ మాయగాడు అక్రమ రవాణాలో ఇష్టానుసారంగా రెచ్చిపోతున్నాడు. పాలకుర్తి వాణిలో వరుస కథనాలు వస్తున్నా.. తన అక్రమ ఇసుక ట్రాక్టర్ల రవాణా రాకపోకలు మాత్రం ఆగడం లేదు. అధిక ధరలకు ఇసుకను అమ్ముతూ అందిన కాడికి సొమ్ము చేసుకుంటున్నాడు. మరి ఆయన ఆగడాలకు అడ్డే లేదా? మరోపక్క వాణి కథనాలకు కలెక్టర్, డిసిపి స్పందించారు. చర్యలకు ఆదేశించారు.

2



# జర్నలిస్టులకు సన్మానం

- సమాజ నిర్మాణంలో జర్నలిస్టు పాత్ర కీలకం
- కలెక్టర్ రిజ్వాన్ బాషా

పేజీ 3

## రూ. 9.35 కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం

- నియోజకవర్గంలో ఎమ్మెల్యే బిజీ బిజీ పర్యటన

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి:** కొడకండ్ల మండల కేంద్రంలోని బయన్న వాగుపై రూ. 9 కోట్లు 35 లక్షల వ్యయంతో నిర్మించబోయే రెండు చెక్‌డ్యామ్‌ల నిర్మాణ పనులకు పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతుల సాగునీటి అవసరాల తీర్చడంలో చెక్‌డ్యామ్‌లు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, మండల అధ్యక్షులు సురేష్ నాయక్, ఏఎంసి వైస్ చైర్మన్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. రామేశ్వరం గ్రామంలో చెన్నూరు రిజర్వాయర్ బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శంకుస్థాపన చేశారు. గ్రామస్తుల ఆశలను నెరవేర్చేలా, ఆయా ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు, సాగునీటి సదుపాయాలు మెరుగుపరచేందుకు ఈ బ్రిడ్జి కీలక భాగమని అధికారులు తెలిపారు. పాలకుర్తి మండలంలో పలు గ్రామాల్లో ఎమ్మెల్యే మహిళలకు పండుగ చీరలను పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు కుమారస్వామి పోగు శ్రీనివాస్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





# నేనే రాజు.. నేనే మంత్రి..

- **అక్రమ ఇసుక వ్యాపారంలో నాకు తిరుగులేదు**
- **నా వెంటే అందరూ.. నన్ను ఎవరు ఏమి చేయలేరు**
- **ప్రకంపనలు సృష్టిస్తున్న పాలకుర్తి వాణి కథనాలు**



**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి:** అక్రమ ఇసుక దందాపై పాలకుర్తి వాణి దినపత్రికలో వరుసగా ప్రచురితమవుతున్న కథనాలపై పాలకులు, అధికారులతో పాటు ప్రజలకు గుసగుసలాడుతున్నారు. ఇంతలా అక్రమ ఇసుక వ్యాపారం జరుగుతోందా? అని వారు నివ్వెర పోతున్నారు. ఓ మాయగాడు నోటికొచ్చిన మాయమాటలతో ఈ దందాలు, అక్రమాలు చేసి అక్రమంగా అందిన కాడికి దోచుకుంటున్నాడు. నేనే రాజు.. నేనే మంత్రి.. నేనే బంటు.. అనే విధానంతో జేబులు నింపుకుంటున్నాడు. తనను ఎవరు ఏమి చేయలేరంటూ ఉత్త మాటలు చెబుతూ.. యదేచ్ఛగా అక్రమ ఇసుక దందా కొనసాగిస్తున్నాడు. ఇంతలా జరుగుతున్న ఇప్పటికీ.. ఆ మాయగాడి ట్రాక్టర్లు పాలకుర్తికి ప్రతిరోజు రాకపోకలు సాగిస్తుండడం విశేషంగా చెప్పవచ్చు.

## కలెక్టర్, ఆర్డిఓ దృష్టికి కథనాలు

పాలకుర్తి వాణి దినపత్రికలో వరుసగా ప్రచురితమవుతున్న కథనాలు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, డిసిపి రాజామహేంద్ర నాయక్, ఆర్డిఓ వెంకన్న దృష్టికి చేరాయి. పటిష్ట చర్యలకు వారు ఆదేశించారు. అదనపు కలెక్టర్లు సైతం ఈ స్టోరీలు, విషయంపై ఆరా తీసినట్లు తెలుస్తోంది. వాస్తవానికి ఇసుక అనేది అందరికీ అవసరం. నివాసం, ఇతర సముదాయాల నిర్మాణంలో కీలకం. కాబట్టి ఇసుక మాఫియాకు అడ్డుకట్ట వేసి.. తక్కువ ధర, అనుమతులతో కూడిన ఇసుక అందించాలని ప్రజలు కోరుతున్నారు. నిర్మాణాల్లో పేద ప్రజలు ఆర్థికంగా చితికిపోకుండా కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ విషయంపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరుతున్నారు. మరోపక్క కొందరి అండదండలతోనే నరసింహుడు ఈ అక్రమ ఇసుక మాఫియాను కొనసాగిస్తున్నాడని తెలుస్తుంది. ఈ మైనింగ్ ఇసుక మాఫియా పై పోలీస్ అధికారి వివరణ కోరగ.. రాకపోకలపై నిఘా పెట్టి నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామన్నారు. ఆ మాయగాడి ఆటలకు ఇక అడ్డుకట్ట వేస్తామని తెలిపారు.



# ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు మహాసభ మండల అధ్యక్షులు మాచర్ల ఎల్లయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేపట్టారు. చిక్కుడు రాములు ముదిరాజ్, ముఖ్య నేతలు మాట్లాడుతూ.. 11వ వార్షికోత్సవ వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో నిర్వహించుకున్నామన్నారు. ముదిరాజ్ మహాసభ మండల ఉపాధ్యక్షులు నీరటి చంద్రయ్య ముదిరాజ్, జిల్లా నాయకులు మామిండ్ల శోభన్ ముదిరాజ్, బాలబోయిన నరేష్ ముదిరాజ్, పాలకుర్తి మాజీ ఉపసర్పంచ్ తరాల చంద్రబాబు ముదిరాజ్, వల్మిడి మాజీ ఉపసర్పంచ్ నీరటి సోమన్న ముదిరాజ్, ఈర్ల రాజు ముదిరాజ్, మామిండ్ల సోమన్న ముదిరాజ్, వల్మీడీ సొసైటీ అధ్యక్షులు మోకాటి కుమార్ ముదిరాజ్, చిక్కుడు పెద్ద రాములు ముదిరాజ్, ఎల్లబోయిన సొంమల్లు ముదిరాజ్, జీడి నరేందర్ పాల్గొన్నారు.



# చిన్నారిని ఆశీర్వదించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలం బొమ్మరా గ్రామం ఎన్టీఆర్ నగర్ కి చెందిన కాంగ్రెస్ నాయకులు యారా కమలాకర్ కూతురు సారి వేడుకలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి దంపతులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు కుమారస్వామి గౌడు,పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.



# చెకుముకి పోటీల్లో విద్యార్థుల సత్తా

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** మండల స్థాయి చెకుముకి సైన్సు సంబరాల పరీక్షలో కార్మెల్ కాన్వెంట్ హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. ఏకంగా మండలంలోని ప్రథమ స్థానంలో నిలిచారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సామర్థ్య పరీక్షలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రథమ స్థానంలో నిలిచిన కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థులను మండల విద్యాధికారి పోతుగంటి నర్సయ్య అభినందించారు. ఇదే స్ఫూర్తితో జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో గెలవాలని ఆయన సూచనలు ఇచ్చారు. విద్యాలయ ప్రిన్సిపల్ లెజె బెత్, ఉపాధ్యాయులు తిరుమలరావు విద్యార్థులను అభినందించారు.

# రేణుక ఎల్లమ్మ గుడిలో పొలిపాడ్యమి ఉత్సవాలు



**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామ జిల్లా కేంద్రంలో బాలాజీ నగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి ఆవరణలో కార్తీక మాసం 30 రోజులు పూజలు చేసి చివరి రోజు కార్తీక అమావాస్య తర్వాత రోజు పొలిపాడ్యమి సందర్భంగా మహిళా గుడి ఆవరణలో నీటి కొలను ఏర్పాటు చేసి వాటిలో అరటి దొప్పల్లో దీపాలు వదిలారు. శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి అమ్మవారికి ఒడి బియ్యం, చీర సారే సమర్పించారు. ఎరుపు రంగు చీరలు ధరించి భక్తి గీతాలతో దీపారాధన చేస్తూ అమ్మవారి కరుణాకటాక్షాలు కలగాలని మొక్కుతూ పసుపు కుంకుమలు ఇచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మారుపాక శ్యాం ప్రసాద్ భక్తులు పాల్గొన్నారు.



# శాస్త్రీయ వైఖరితో మూఢనమ్మకాలకు చెక్



**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** జన విజ్ఞాన వేదిక పాలకుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను శుక్రవారం నిర్వహించారు. మండలంలోని అన్నిబడులకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నరసయ్య ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు విద్యార్థి దశ నుంచే మూఢనమ్మకాల నిర్మూలన పట్ల అవగాహన కలిగి, శాస్త్రీయ వైఖరులు పెంపొందించుకోవాలని కోరారు. పాలకుర్తి ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ముత్తారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి అంజయ్య, సైన్స్ టీచర్ ఏ నరసింహమూర్తి, చెకుముకి మండల శాఖ కన్వీనర్ టి నీలకంఠం, జిల్లా పరిశీలకులు జ్యోతి శ్రీహరి, గైడ్ టీచర్లు బాబయ్య, కొండయ్య, చంద్రమోహన్, యాకయ్య, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



## మీడియా ప్రతినిధులను సన్మానించిన కలెక్టర్

**పాలకుర్తి వాణి, జనగామ :** జల శక్తి జన్ భగీధర్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నుండి జిల్లాకి అవార్డు వచ్చేందుకు క్షేత్ర స్థాయిలో కృషి చేసిన అధికారులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కలెక్టరెట్ లో అవార్డు ప్రదానం చేశారు. జిల్లాలో చేపట్టే వివిధ కార్యక్రమాలకు విస్తృత కవరేజ్ ఇస్తూ రాష్ట్ర, దేశ వ్యాప్తంగా ప్రచారం వచ్చేలా కృషి చేస్తున్న మీడియా వారినీ కలెక్టర్ సన్మానించారు.











## ఝాన్సీరెడ్డికి కృతజ్ఞతలు

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందిన వల్లాల నవీన్ యాదవ్ శుక్రవారం టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం కృషి చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ ఝాన్సీ రెడ్డి సూచనలు, సలహాలతో జూబ్లీహిల్స్ ప్రజల సమస్యలను తీర్చడానికి, ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## వ్యక్తిగత ఆరోగ్యంపై శ్రద్ధ కనబరచాలి

### వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్

పాలకుర్తి వాణి, హనుమకొండ: శాంతి భద్రతల పరిరక్షణకై నిరంతరం శ్రమించే పోలీసులు తమ వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు తమ కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. వరంగల్ మెడికవర్ హాస్పటల్ సహకారంతో కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించారు. నిరంతరం విధి నిర్వహణకై అంకితమైన పోలీసులతోపాటు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్య శిబిరంలో కార్డియాలజిస్ట్ ఆర్థోపెడిక్, గైనకాలజిస్ట్, నెఫ్రాలజిస్ట్, ఫిజిషియన్, న్యూరాలజిస్ట్ గాస్ట్రోఎంటరాలజిస్ట్ విభాగాలకు చెందిన వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారన్నారు. సద్వినిగం చేసుకొని రక్త పరీక్షలు కూడా చేయించుకోవాలన్నారు. ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్, శ్రీనివాస్, ప్రభాకర్ రావు, బాల స్వామితో పాటు వైద్య ఆరోగ్య అధికారి అప్పయ్య, ఆర్. ఐ లు, మెడికవర్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.




## ఏసీబీకి అడ్డంగా చిక్కిన డీఈఈ



**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** జనగామ జిల్లా మరో అధికారి ఏసిబి వలకు చిక్కారు. పాలకుర్తి మండల కేంద్రంలో ఇరిగేషన్, మిషన్ భగీరథ డిఈఈగా కూనమల్ల సంధ్యారాణి కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు. అయితే మిషన్ భగీరథ పైప్ లైన్ మంజూరు కోసం కాంట్రాక్టర్ కమ్మగాని సురేష్ కు ఆమె లంచం డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో డీఈఈ అతని వద్ద నుంచి పది వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ముదిరాజల జెండా ఆవిష్కరణ



**పాలకుర్తి వాణి, పెద్దవంగర:** చిన్నవంగరలో గంగమ్మని నమ్ముకుని జీవిస్తున్న మత్స్యకారులు ప్రపంచం మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం గ్రామంలో జెండా ఆవిష్కరించారు. గ్రామ సంఘ అధ్యక్షుడు కనుకుంట్ల యాకయ్య మాట్లాడుతూ.. తెలంగాణ మత్స్య అభివృద్ధి కోసం ఎన్నికలు జరిపి చైర్మన్, పాలక మండలినీ నియమించాలన్నారు. ప్రభుత్వం ముదిరాజులకు జనాభా ప్రాతిపదికన వాటా అందించాలని బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చే కార్యక్రమాన్ని తక్షణమే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మత్స్యశాఖకు 3000 కోట్ల రూపాయల కేటాయించి వివిధ పథకాల ద్వారా మా కుటుంబాలను ఆదుకోవాలన్నారు. మత్స్యకారుల భరోసా కార్యక్రమం ప్రారంభించి ప్రతి సొసైటీ కి ఉచిత చేప పిల్లల బదులుగా నగదు బదిలీ చేయాలని అదేవిధంగా మత్స్యకారులకు 50 సంవత్సరాలకే వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

## పాలకుర్తిలో పట్టపగలే బైక్ చోరి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** పాలకుర్తి మండల కేంద్రంలో ఓ ద్విచక్ర వాహనం చోరీకి గురైంది. తీగారం గ్రామానికి చెందిన చెన్నూరీ ప్రవీణ్ గురువారం రోజున మండల కేంద్రంలోని SBI బ్యాంక్ ముందు బైక్ తెలిపారు. బ్యాంకులో పని చూసుకొని వచ్చేసరికి ఉన్నట్టుండి బైక్ మాయమైంది. చుట్టుపక్కల ఆరా తీసిన బైక్ ఆచూకీ లభ్యం కాకపోవడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించారు. చివరకు బ్యాంకు పరిధిలోని సీసీ కెమెరాలను పరిశీలించగ.. ఓ వ్యక్తి పట్టపగలే వాహనాన్ని చోరీ చేసి తీసుకెళ్తున్న దృశ్యాలు కనిపించాయి. అటు పగలే దొంగలు చోరిలకు పాల్పడుతుడంతో మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## ఆలయంలో టీజీబి జిఎం సుధాకర్ పూజలు



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తిలో ని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ జనరల్ మేనేజర్ టీ సుధాకర్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారి శేషవస్త్రాలతో సన్మానించి, స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఆయన వెంట టీజీబీ బ్యాంక్ పాలకుర్తి బ్రాంచ్ మేనేజర్ ఏ సమీర్ కుమార్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు, దేవగిరి లక్ష్మన్న,డివిఆర్ శర్మ,అనిల్ కుమార్, నాగరాజు, ఆలయ సిబ్బంది, పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341